సాక్షి పల్నాడు

మంగళవారం । 19 । నవంబర్ । 2024



వేంకటేశ్వరునికి విశేష పూజలు

జీఎస్‌పాలెం(కర్లపాలెం): గోకరాజు నల్లిబోయి నవారిపాలెంలో కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పూజలు జరిగాయి. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.



భక్తిశ్రద్ధలతో దీపోత్సవం

మంగళగిరి: పట్టణంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం(శివాలయం)లో కార్తీక సోమవారం సందర్భంగా కోటి దీపోత్సవం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్తీక పూజలు



చుండూరు(వేమూరు): చుండూరు మండలం చినపరిమిలోని రామ లింగేశ్వరస్వామి దేవ స్థానంలో కార్తీక సోమవారం పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

రాయితీపై మినీ ట్రాక్టర్లు



ప్రత్తిపాడు: రాయితీపై రైతులకు మినీ ట్రాక్టర్లు అందించనున్నట్టు ప్రత్తిపాడు మండల ఉద్యాన అధికారి ఎం.బేబి తెలిపారు. కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన కుర్రాకుల ప్రసాద్‌కు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఉద్యాన యాంత్రీకరణ పథకం కింద ట్రాక్టర్‌ను అందించారు. హెచ్‌వో బేబి మాట్లాడుతూ ట్రాక్టర్ ధర రూ.5.25 లక్షలని, ఇందులో ప్రభుత్వ రాయితీ రాయితీ లక్ష ఉంటుందని చెప్పారు. మిగిలిన రూ.4.25 లక్షలు రైతులు తమ వాటాగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

టెన్త్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

గుంటూరుఎడ్యుకేషన్: వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫీజును ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించేందుకు తుది గడువును ఈనెల 26 వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పరీక్షల విభాగ డైరెక్టర్ ఆదేశాల మేరకు అన్ని యాజమాన్యాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత విద్యార్థుల పరీక్ష ఫీజును ఈనెల 26లోపు రూ.125 చొప్పున చెల్లించి, నామినల్ రోల్స్ తోపాటు ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. రూ.50 అపరాధ రుసుంతో కలిపి చెల్లించేందుకు డిసెంబర్ 2, రూ.200తో చెల్లించేందుకు డిసెంబర్ 9, రూ.500తో చెల్లించేందుకు డిసెంబర్ 16 వరకు అవకాశముందని వివరించారు.

యార్డుకు 43,853 బస్తాల మిర్చి



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 43,853 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 38,919 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి రూ. 14,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి 16,700 వరకు లభించింది. ఏసీ కామన్ రకం మిర్చి రూ. 8,000 నుంచి రూ. 15,500 వరకు లభించింది. ఏసీ ప్రత్యేక రకం రూ. 8,500 నుంచి రూ. 16,500 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,500 నుంచి రూ.10,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 28,536 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి వి.ఆంజనేయులు తెలిపారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 3800 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు162, బ్యాంక్ కెనాల్‌కు 825, తూర్పు కెనాల్‌కు 50, పశ్చిమ కెనాల్‌కు 93, నిజాంపట్నం కాలువకు 209, కొమ్మమూరు కాలువకు 2001 క్యూసెక్కులు విడుదల చేశారు.

దుర్గమ్మకు వెండి కిరీటం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువున్న కనకదుర్గమ్మకు ద్రాక్షారామంకు చెందిన భక్తులు వెండి కిరీటాన్ని సమర్పించారు. ద్రాక్షారామానికి చెందిన కొమ్ముల స్వామినాయుడు కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. సుమారు రూ. 1.30 లక్షలతో 1.300 కిలోల వెండితో కిరీటాన్ని తయారు చేయించి సోమవారం ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ పర్యవేక్షకుడు రమేష్ దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

భక్తిశ్రద్ధలతో అమరేశ్వరునికి కార్తీక పూజలు



విశేషాలంకారంలో అమరేశ్వరుడు



అమరేశ్వరాఘాట్‌లో పుణ్యస్నానాలు చేస్తున్న దృశ్యం

అమరావతి: ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రమైన అమరావతి క్షేత్రంలో వేంచేసియున్న బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయం కార్తీక సోమవారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. పవిత్ర కార్తీక సోమవారం వేకువజాము నుంచే రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన పంచారామక్షేత్ర సందర్శన భక్తులు సందడి నెలకుంది. భక్తులు పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేసి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమరేశ్వరునికి అభిషేకాలు, బాలచాముండేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ సునీల్‌కుమార్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఉచిత అన్నదానం, ఉచిత ప్రసాదం అందచేశారు. వేలాది మంది భక్తులు, సందర్శకులు జిల్లా నలుమూలల నుంచి కార్తీక సోమవారం అమరావతిని సందర్శించటంతో మ్యూజియం, ధ్యానబుద్ధ ప్రాజెక్టు, అమరేశ్వరాలయం, స్నాన ఘాట్‌లు, సాయిమందిరం భక్తులు, సందర్శకులతో కళకళలాడాయి.

నేత్రపర్వంగా త్రికోటేశ్వరునికి రుద్రాభిషేకం



పుష్పాలంకరణలో త్రికోటేశ్వర స్వామి

నరసరావుపేట రూరల్: పవిత్ర కార్తీక సోమవారం పర్వదినాన కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. పంచామృతాలు, విశేష ద్రవ్యాలతో త్రికోటేశ్వరునికి అభిషేకాలు నేత్రపర్వంగా జరిగాయి. అనంతరం స్వామివారికి విశేష పుష్పాలంకరణ సేవ జరిపారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శనంతో పాటు అభిషేక దర్శనాన్ని భక్తులకు కల్పించారు. అభిషేక మండపంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రావిచెట్టు, నందీశ్వరుడి వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ ఈవో డి.చంద్రశేఖరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. నరసరావుపేట, చిలకలూరిపేట నుంచి ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపింది. ద్విచక్రవాహనాలు, కార్లలో భక్తులు స్వామి వారి దర్శనానికి రావడంతో పార్కింగ్ స్థలంలో వాహనాల రద్దీ నెలకొంది. ఘాట్‌రోడ్డు మార్గంలోని ప్రకృతి పర్యావరణ కేంద్రం వద్ద యాత్రికుల సందడి నెలకొంది. రూరల్ సీఐ పి.రామకృష్ణ, ఎస్ఐ కిశోర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



రావిచెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపండి

48 వినతులు స్వీకరించిన కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజల నుంచి 48 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడికి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కారం చూపాలని అన్నారు.



కలెక్టరేట్‌లో బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ గనోరే

రీ ఓపెన్ అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారాలు చూపుతాం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రీ ఓపెన్ అర్జీదారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఫోన్ ద్వారా సంప్రదించి సంతృప్తికరమైన పరిష్కారాలు చూపుతామని భరోసా ఇచ్చారు. అర్జీలకు గతంలో సమాధానాలు ఇచ్చిన అధికారులు ఫిర్యాదిదారుడితో నేరుగా మాట్లాడారా, క్షేత్రస్థాయి పరిశీలన చేశారా లేదా అని తెలుసుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రీఓపెనింగ్ ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వండి

నకరికల్లులో 13 ఎకరాల ఎన్ఎస్పీ స్థలం ఖాళీగా ఉంది. దీంతోపాటు క్వార్టర్స్ ఉన్నాయి. వీటిలో 17 ఏళ్ల నుంచి ఉద్యోగులు ఉంటూ ఉద్యోగ విరమణ చేశారు. వీరికి ఆయా క్వార్టర్స్ సేల్ బేసిస్‌పై కేటాయించండి. స్థలాన్ని ఇళ్లు కట్టుకునేందుకు ఉద్యోగులకు కేటాయించండి.

– వల్లెపు లక్ష్మయ్య, పిల్లి రత్నం, అసోసియేషన్ నాయకులు

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రద్దు చేయాలి

రాష్ట్రంలో మాలలను అణచివేసే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. దీనికోసం నియమించిన ప్రత్యేక కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను రద్దుచేయాలి.

– గోదా జాన్‌పాల్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు

బాలికల వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తులు

సత్తెనపల్లి: పట్టణంలోని వెంకటపతి కాలనీలోఉన్న ఎస్సీ కళాశాల బాలికల ప్రభుత్వ వసతి గృహాన్ని సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్, రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మహ్మద్ గౌసలు సోమవారం సందర్శించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థినులతో మాట్లాడి అక్కడ జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను నిశితంగా పరిశీలించారు. వారితోపాటు ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



వసతి గృహంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

ఇద్దరు హాస్టల్ విద్యార్థినుల

ఆత్మహత్యాయత్నం



సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ప్రాథమిక చికిత్స పొందుతున్న విద్యార్థినులు

- మధ్యాహ్నం అన్నం రాత్రి పెట్టారన్నందుకు వార్డెన్ వేధింపులు
- మనస్తాపంతో మాత్రలు మింగిన ఇంటర్ విద్యార్థినులు
- ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు
- అప్పటి నుంచి వేధింపులు తీవ్రం
- తట్టుకోలేక ప్రాణాలు తీసుకోబోయిన విద్యార్థినులు
- సత్తెనపల్లిలోని ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌లో ఘటన



విద్యార్థినులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కేఎస్ చక్రవర్తి తదితరులు

సత్తెనపల్లి: సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థినుల పట్ల సిబ్బంది దుష్ప్రవర్తన, అసభ్య ప్రవర్తన, వేధింపులకు ఆస్కారం లేకుండా చూడాలని హైకోర్టు స్పష్టంగా నిర్దేశించి నాలుగు రోజులైనా గడవక ముందే.. సిబ్బంది వేధింపులతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన సంచలనం కలిగించింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహంలో ఇద్దరు ఇంటర్ విద్యార్థినులు ఉసురు తీసుకోబోయారు. వార్డెన్, సిబ్బంది వేధింపులు, తోటివిద్యార్థినుల ముందు అవమానకరంగా మాట్లాడటాన్ని తట్టుకోలేక వారు ఆదివారం రాత్రి వారు ఆత్మహత్యాయత్నం చేశారు. అధికసంఖ్యలో డోలో–650 మాత్రలు మింగిన వారు ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో కోలుకుంటున్నారు. సత్తెనపల్లిలోని వెంకటపతినగర్‌లోగల ఈ హాస్టల్లో 297 మంది విద్యార్థినులు ఉంటున్నారు. హాస్టల్‌లో అరకొర వసతులు, పారిశుద్ధ్య సమస్యలు, నాణ్యత లోపించిన ఆహారంతో తరచు అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి కావడంతో కొందరు విద్యార్థినులు ఉపవాసం ఉన్నారు. దీంతో మధ్యాహ్నం మిగిలిన అన్నాన్ని రాత్రి వడ్డించడంతో ఇంటర్ విద్యార్థినులు సంగం అఖిల, అన్నవరపు సనిత ప్రశ్నించారు. మీ ఇళ్ల వద్ద మధ్యాహ్నం మిగిలినవి సాయంత్రం తినడంలేదా అంటూ హాస్టల్ వార్డెన్ రాణెమ్మ, వంట సిబ్బంది వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరూ అన్నం తినకపోవడంతో సూటిపోటిమాటలతో వేధించారు. అందర్నీ కూడగట్టి గ్రూప్ చేస్తున్నావేమిటంటూ సనితపై దాడిచేసే ప్రయత్నం చేశారు.

వార్డెన్‌కు కౌన్సెలింగ్‌తో సరిపెట్టిన పోలీసులు

ఈ నెల 16న హాస్టల్‌కు వచ్చిన తల్లిదండ్రులకు సనిత ఈ విషయం చెప్పడంతో వారు వార్డెన్‌ను ప్రశ్నించారు. వార్డెన్ పట్టించుకోకపోవడంతో సనిత తల్లిదండ్రులు మిగిలిన విద్యార్థినులతో సంతకాలు చేయించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా వార్డెన్ రాణెమ్మను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఆదివారం కూడా అఖిల, సనితలను వార్డెన్, సిబ్బంది అవమానించారు. దీన్ని తట్టుకోలేక వారిద్దరు మాత్రలు మింగారు. ఆదివారం రాత్రి అస్వస్థతకు గురైన వారిని వార్డెన్ రాణెమ్మ సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. సత్తెనపల్లి తహసీల్దార్ కె.ఎస్.చక్రవర్తి, వైద్యులు డాక్టర్ ధర్మసింగ్‌శాస్త్రి, డాక్టర్ ఆసియా, వీఆర్వో అరుణ సోమవారం వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. హాస్టల్‌లో కూరలు, అన్నం సక్రమంగా ఉండవని విద్యార్థినులు చెప్పారు. గుంటూరులో చికిత్స పొందుతున్న విద్యార్థినులను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు.

రోడ్డెక్కిన పత్తి రైతు

- సాకులు చెబుతూ పత్తి కొనట్లేదని ఆగ్రహం
- జాతీయ రహదారిపై ఆందోళన
- భారీగా ట్రాఫిక్‌జాం
- అధికారుల జోక్యంతో విరమణ

సీసీఐ నిబంధనలు సడలించాలంటూ ఆందోళన



రైతులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

నాదెండ్ల: సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంలో రైతులకు మద్దతు ధర లభించటం లేదని, పత్తిని కొనుగోలు చేయకుండా తిరస్కరిస్తున్నారంటూ రైతులు సోమవారం రోడ్డెక్కారు. గణపవరంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న వెంకటకృష్ణ ఎంటర్‌ప్రైజెస్‌లో కొద్దిరోజుల కిందట సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. పత్తి నాణ్యతపై సాకులు చెబుతూ 90 శాతం ట్రాక్టర్ లోడ్‌లను తిరస్కరిస్తున్నారంటూ రైతులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించారు. సుమారు గంట పాటూ రైతులు ఆందోళన నిర్వహించారు. పత్తి లోడు ట్రాక్టర్లను జాతీయ రహదారికి అడ్డుగా నిలిపి దిగ్బంధనం చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచింది. 12 శాతం తేమ మించిందని, పత్తిలో కాయ ఉందని, తడిచిందని సాకులు చెబుతూ రైతులను సమస్యలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి ఏరోజూ రైతులకు న్యాయం జరగటం లేదని ఆందోళన చేశారు.

తాము ట్రాక్టర్లలో పత్తిని తరలించి పడిగాపులు కాసి రాత్రిళ్లు ఇక్కడే పడుకుంటున్నామని, రైతుల కళ్ల వెంబడి కన్నీరు వస్తున్నా సీసీఐ అధికారులు మాత్రం నవ్వుకుంటున్నారని వాపోయారు. గత ప్రభుత్వంలో సీసీఐ కొనుగోలు కేంద్రంలో రైతులకు పూర్తిగా న్యాయం జరిగిందని, ఇలాంటి సాకులు లేకుండా సానుకూలంగా పత్తిని కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఎకరాకు 2–3 క్వింటాళ్ల మేర నష్టపోయామని, కూలి ధరలు పెరిగి రైతులకు భారంగా మారిందన్నారు.

సీఐ హామీతో విరమణ

రైతులు ఆందోళన చేస్తున్నారన్న సమాచారంతో రూరల్ సీఐ బి సుబ్బానాయుడు, ఎస్సైలు పి.పుల్లారావు, రహంతుల్లా సిబ్బందితో చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులు ఆందోళన విరమించలేదు. ఉన్నతాధికారులతో మాట్లాడుతానని సీఐ సర్దిచెప్పి ఆందోళన విరమింపచేశారు. అనంతరం సీసీఐ బయ్యర్ రమేష్‌బాబు, రైతులతో సంప్రదింపులు జరిపారు. ఆర్జేడీ, సీసీఐ అధికారులతో మాట్లాడారు.

గురువారం నుంచి ఇక్కడే పడిగాపులు..



నేను ఈ ఏడాది 15 ఎకరాల్లో పత్తి సాగు చేశా. పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకున్నా. ఎకరాకు ఆరు క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. గురువారం నుంచి ఇక్కడే ఉండాల్సి వచ్చింది. నేటి వరకూ కొనుగోలు చేయకుండా అధికారులు తేమ శాతం ఎక్కువ ఉందని, కాయ ఉందని సాకులు చెప్పి తిరస్కరించారు.

– ప్రతిమాల నారాయణస్వామి, తుమ్మలపాలెం

కుంటిసాకులతో ఏడిపిస్తున్నారు..



పదెకరాల్లో పత్తి సాగు చేశా. శుక్రవారం నుంచి ఇక్కడే పత్తి అమ్ముకునేందుకు పడిగాపులు కాస్తున్నా. నిద్రాహారాలు మాని ఇక్కడే ఉన్నా. అధికారులు కనికరించటం లేదు. సీసీఐ అధికారులు కుంటి సాకులతో ఏడిపిస్తున్నారు. తేమశాతం సడలించాలి. కాయ ఉన్న పత్తికి క్వింటాకు 2–3 కేజీలు తగ్గించి కొనుగోలు చేయాలి. – నలిశం శ్రీనివాసరావు, నాదెండ్ల.

భారీగా నష్టపోతున్నాం...



నేను 22 ఎకరాల్లో పత్తి సాగు చేశా. ఎకరాకు ఏడు క్వింటాళ్లుదిగుబడి వచ్చేలా ఉంది. సీసీఐలో మంచి ధర వస్తుందని ఆశించి పత్తి తరలించా. మద్దతు ధర రూ.7,521 ఉన్నా ఇవ్వటం లేదు. పత్తి తీత, కూలి రేట్లు పెరిగాయి. భారీగా నష్టపోవాల్సి వస్తుంది. నిబంధనలు సడలించాలి.

–డి.నారాయణస్వామి, నాదెండ్ల.

నిబంధనల మేరకే పత్తి కొనుగోలు చేస్తాం

విజయవాడ రీజియన్ మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ కాకుమాను శ్రీనివాసరావు

నాదెండ్ల: సీసీఐ కేంద్రం నిబంధనలు, పత్తి నాణ్యతా ప్రమాణాల మేరకే పత్తి కొనుగోలు చేస్తామని విజయవాడ రీజియన్ మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ కాకుమాను శ్రీనివాసరావు చెప్పారు. గణపవరం సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం రైతులు ఆందోళన చేయటంతో విషయం తెలుసుకున్న ఆయన సీసీఐ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల వద్ద పత్తి ఉన్నంత వరకూ కొనుగోలు కేంద్రం నిర్వహిస్తామని, నిబంధనల మేరకు పత్తి తరలించిన రైతులకు పూర్తి మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు. 8–12 శాతం లోపు తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామన్నారు. 15 శాతం వరకూ తేమ ఉన్నా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రావాల్సి ఉందన్నారు.



పత్తిలో తేమ శాతం పరిశీలిస్తున్న విజయవాడ రీజనల్ ఆర్జేడీ శ్రీనివాసరావు

రైతులు పత్తిని ఆరబెట్టుకుని కాయలేకుండా తీసుకొచ్చినట్లయితే క్వింటా మద్దతు ధర రూ.5721 చెల్లిస్తామన్నారు. ఆయన వెంట గుంటూరు ఆర్జేడీ కె ఝాన్సీరాణి, పల్నాడ జిల్లా డాట్‌మో కె సూర్యప్రకాశ్‌రెడ్డి, చిలకలూరిపేట యార్డు కార్యదర్శి యోగేశ్వరరావు ఉన్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు సిద్ధం కావాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శివారెడ్డి
- ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా తొలి మహాసభ



నరసరావుపేట ఈస్ట్: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నట్టు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి తెలిపారు. అరండల్‌పేటలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. మహాసభకు జిల్లా నాయకుడు మధు అధ్యక్షత వహించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షునిగా నాగేశ్వరరావు

అనంతరం ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మధు, కోశాధికారిగా కాసా గోపికృష్ణ, ఉపాధ్యక్షులుగా దాసరి హేమంత్, రాజా, సహాయ కార్యదర్శులుగా వాగ్యనాయక్, అభిషేక్, బి.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేధిస్తున్న భర్తతో విడాకులకు ఒప్పించండి

- ఎస్పీకి ఫిర్యాదు చేసిన 15ఏళ్ల బాలిక
- ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 60 ఫిర్యాదులు స్వీకరణ

నా తల్లి సామ్రాజ్యం, తండ్రి ఏసోబు వారిద్దరూ విడిపోయి వేరే వివాహాలు చేసుకున్నారు. నన్ను నా మేనమామలే పెంచారు. ఇప్పుడు నా వయస్సు 15ఏళ్లు. ఐదు నెలల కిందట పెయ్యాల వీరయ్య అనే 35 ఏళ్ల వ్యక్తితో బలవంతంగా వివాహం చేశారు. ఇది అతనికి రెండో వివాహం. ప్రతి రోజూ శారీరకంగా వేధిస్తున్నాడు. నా మేనమామలకు చెబితే నీ బతుకు అతనితోనే. కాపురం చేయాల్సిందేనంటూ పట్టించుకోవట్లేదు. అతనితో కాపురం చేయటం నాకు ఇష్టంలేదు. దయచేసి అతను విడాకులు ఇచ్చేందుకు ఒప్పించండి.

–15ఏళ్ల బాలిక, బూదాడ, గురజాల మండలం

నరసరావుపేట: సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎస్పీ కంచి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి ప్రజల నుంచి కుటుంబ, ఆర్థిక, ఆస్తి, ఘర్షణలు, చోరీలు, మోసాలు, తగాదాలకు చెందిన సమస్యలపై 60 ఫిర్యాదులు స్వీకరించారు.



బాధితుల సమస్య తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

ఉద్యోగం ఇప్పిస్తానని రూ.3.5లక్షలు కాజేశారు

నా భార్యకు ఉద్యోగం ఇప్పిస్తానని కొమ్ము పవన్‌కుమార్ రూ.3.5లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించలేదు. డబ్బులు తిరిగి ఇవ్వలేదు. మోసం చేశాడు. అతనిపై చర్యలు తీసుకొని నా డబ్బులు ఇప్పించండి.

–కేతావత్ సూర్యనాయక్, గండిగనుములు, బొల్లాపల్లి మండలం

నా పొలాన్ని కాజేయాలని చూస్తున్నారు

నాకు వినుకొండ మండలం తిమ్మాయపాలెంలో 2.40 ఎకరాల పొలం ఉంది. నా పేరుపై ఉన్న దీనిని రామకృష్ణ, హర్ష, సమంత అనే వారు వారి పేరు మీద ఆన్‌లైన్‌లో ఎక్కించుకొని మాది అంటూ పొలంలోకి రానీయకుండా ఇబ్బందిపెడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోండి.

–నూకల ఫణికుమార్, అనంతవరం, తూర్పుగోదావరి జిల్లా

వివాహం చేసుకోకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నాడు

నేను ఈవెంట్ మేనేజర్‌గా పనిచేస్తుంటా. ఇటీవలనే నాకు శ్రీనివాస్‌తో వివాహమైంది. గతంలో పరిచయం ఉన్న ఆటో ఓనర్ చిన్న నా కంటే వయస్సు తక్కువ వాడు. అతడికి ద్విచక్రవాహనాల దొంగగా కూడా గుర్తింపు ఉంది. తనను వివాహం చేసుకోవాలని, లేనిపక్షంలో చంపుతానని బెదిరిస్తున్నాడు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే అతడిని పట్టుకొని మా వద్దకు తీసుకొని రండి అంటున్నారు. మీరైనా అతడిపై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించండి.

–శ్రీనివాస్, సాయి దంపతులు, రావిపాడు, నరసరావుపేట మండలం

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

నాకు ఉద్యోగం ఇప్పిస్తానని బత్తుల శ్రీనివాసరాజు నా వద్ద నుంచి రూ.16లక్షలు తీసుకున్నాడు. దీంతోపాటు నా పది, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడు. డబ్బులు తిరిగి ఇవ్వలేదు. అతడిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండి.

–పసుపులేటి మల్లికార్జునరావు, గురజాల

విదేశాలకు పంపిస్తామని రూ.32లక్షలు తీసుకొని మోసం

పిడుగురాళ్లలోని లలిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ విదేశాలకు పంపిస్తామని నా వద్ద నుంచి రూ.32లక్షలు కట్టించుకున్నారు. విదేశాలకు పంపించకుండా, తిరిగి డబ్బులు అడిగినా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండి.

–పరుచూరి వెంకటహనుమాన్‌మూర్తి, రామిరెడ్డిపాలెం, రొంపిచర్ల మండలం

అంగన్‌వాడీ కార్యకర్త కుటుంబంపై దాడి

ఉద్యోగానికి రాజీనామా చేయాలంటూ బెదిరింపులు



బెల్లంకొండ: మా ప్రభుత్వం వచ్చింది... మా వాళ్లే అంగన్‌వాడీ ఉద్యోగం చేయాలి.. మర్యాదగా ఉద్యోగానికి రాజీనామా చేయి.. లేకపోతే నీ అంతు చూస్తాం.. అంటూ అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు అంగన్‌వాడీ కార్యకర్త కుటుంబంపై దాడికి దిగిన ఘటన మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితురాలు మన్నెసుల్తాన్‌పాలెం అంగన్‌వాడీ కార్యకర్త మాటూరి బుజ్జి తెలిపిన వివరాలు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉద్యోగానికి రాజీనామా చేయాలని గ్రామానికి చెందిన నాయకులు వేధింపులకు గురి చేస్తున్నా రు. ఇప్పటివరకు నాలుగుసార్లు కలెక్టరేట్‌లో ఆమెపై ఫిర్యాదు చేశారు. స్థానిక ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి విచారణ చేపట్టారు. ఎన్నిసార్లు విచారణకు వచ్చినా తనపై లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు అందలేదు. గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు రెండు రోజుల నుంచి బెదిరింపులకు గురిచేస్తున్నారు. సోమవారం సాయంత్రం ఇంట్లోకి వచ్చి ఉద్యోగానికి రాజీనామా చేస్తావా లేదా అంటూ అంగన్‌వాడీ కార్యకర్త, ఆమె భర్త చిట్టిబాబుపై దాడికి పాల్పడ్డారు. విషయాన్ని ఫోన్ ద్వారా బెల్లంకొండ ఎస్ఐకి తెలియజేయగా కానిస్టేబుల్‌ను పంపారు. వారి సహాయంతో పోలీస్‌స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేసింది. టీడీపీ నాయకుల నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంది. అంగన్‌వాడీ కార్యకర్త కుటుంబం తమపై దాడి చేశారంటూ టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఇద్దరి ఫిర్యాదులు విచారిస్తున్నామని ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

DR.ANJI REDDY
SUPER SPECIALITY HOSPITAL
PIDUGURALLA | NARASARAOPET
JOBS VACANCIES
Reputed hospital requires the following vacancies:
- Guest Relations Executive (2 Posts) - Female, Any Degree
- Admissions Manager (2 Posts) - Any Computer Degree with hospital or hotel experience
- Billing Department - B.Sc computers with billing experience
- Corporate Relations Manager (1 Post)
- Accounting & Store Manager (1 Post)
- Hospital Administration (2 Posts)
Email resumes to: anjireddynrt1@gmail.com
Contact: 7799977136, 7799977140, 9866300099

WANTED
పల్నాడు జిల్లా, నరసరావుపేటలో నూతనముగా నిర్మించిన "... సెంట్రల్ మాల్" నందు పనిచేయుటకు అర్హత, అనుభవం, నైపుణ్యం గల సిబ్బంది కావలెను.
1. ... (M/F): MBA హోటల్ మేనేజ్‌మెంట్/ కమర్షియల్ మాల్స్/ హోటల్స్ / హాస్పిటల్స్ మొదలగు వాటిలో 2-3 సంవత్సరముల అనుభవం.
2. ఫైర్ & సేఫ్టీ ...: ITI (Fire & Safety Trade) పరిశ్రమలు/కమర్షియల్ మాల్స్/ హాస్పిటల్స్ / హోటల్స్ నందు 2-3 సంవత్సరములు పనిచేసిన అనుభవం.
3. సెక్యూరిటీ సూపర్‌వైజర్ : Ex - Army వారికి ప్రాధాన్యత. మాల్స్/ హాస్పిటల్స్ / హోటల్స్ నందు 2-3 సంవత్సరములు పనిచేసిన అనుభవం.
అర్హత, అనుభవమును బట్టి ఆకర్షణీయమైన వేతనము ఇవ్వబడును.
ఆసక్తి కలవారు పూర్తి బయోడేటాతో తమ దరఖాస్తులను skrbracc@gmail.com కు మెయిల్ పంపగలరు. లేదా దిగువ నెంబరుకు Whatsapp Number కు పంపగలరు.
ఇతర వివరములకు సెల్ : 9000257054

Accountant కావలయును
ఏరీస్ ఎగ్రో లిమిటెడ్ - ముంబాయి వారి మార్కెటింగ్ ఏజెన్సీ
అమరావతి ఆగ్రో-వెట్ ప్రయివేట్ - పిడుగురాళ్ళ వారి ఆఫీసులో
Accountant
ఉద్యోగం చేయుటకు Graduate అయి ఉండి, Computer Knowledge, 35 సంవత్సరాల లోపు వారు అర్హులు. Accounte లో అనుభవం ఉన్నవారికి Priority ఇవ్వబడును. Bio-Data మరియు Certificates తో రావలయును.
పిడుగురాళ్ళ చుట్టుప్రక్కల గ్రామాల వారికి Priority ఇవ్వబడును.
Date & Interview Time:
23-11-2024 ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు
అడ్రస్: అమరావతి ఆగ్రో-వెట్ ప్రయివేట్ లిమిటెడ్.
Opp: M.P.P.School, Near Railway Gate
Janapadu Road, Piduguralla. Phone: 90301 00083

సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల ధర్నా



నరసరావుపేట: ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేసిన నిరవధిక సమ్మెలో భాగంగా అప్పటి ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి, గ్రూప్ ఆఫ్ అధికారులు కలిసి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ పల్నాడు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి యూనియన్ నాయకురాలు ఎం.రత్నకుమారి అధ్యక్షత వహించారు. శివకుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా వైద్య ఆరోగ్య శాఖలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశాలను పట్టించుకోలేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులునాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు వెంటనే జీవో విడుదల చేయకపోతే యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవికి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేసి సమస్యలు వివరించారు. ఆశాల సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.

డిసెంబరు 31లోగా వరి పంట బీమా కోసం పేర్లు నమోదు చేసుకోండి

- రైతులు, కౌలు రైతులకు సూచించిన జిల్లా కలెక్టర్
- బీమా పథకం కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ



కలెక్టరేట్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

నరసరావుపేట: రబీ సీజన్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకం కింద వరి పంటను బీమా చేసుకునేందుకు డిసెంబరు 31వ తేదీలోగా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ (ఎన్‌సీఐపీ)లో రైతులు, కౌలు రైతులు అందరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం పథకం పోస్టర్, కరపత్రాలను కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి, ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వరి పంట పీఎంఎఫ్‌బీవై కింద నోటిఫై చేయబడిందన్నారు. ప్రతి ఎకరా వరి పంటకు బీమా మొత్తం రూ.42వేలు కాగా రైతు రూ.630 (1.5శాతం) చెల్లించాల్సి ఉందన్నారు. దీని ద్వారా తుఫాన్, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వలన పంట నష్టపోయిన రైతులకు వాతావరణ అంచనాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనావేసి ఆర్థిక సహాయం కింద బీమా పరిహారం అందించటం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా పంటరుణాలు తీసుకున్న రైతులకు ఆ బ్యాంకు వారు బీమా కంపెనీకి ప్రీమియం చెల్లిస్తారన్నారు. రైతు బీమా వద్దనుకుంటే ప్రీమియం తగ్గింపు నిలిపివేయమనే అభ్యర్థనను రాతపూర్వకంగా నిర్దేశిత గడువులోగా బ్యాంకుకు తెలియచేయాలని కోరారు. బ్యాంకు రుణం తీసుకోని రైతులు తమ సమీపంలోని కామన్ సర్వీసు సెంటర్ (సీఎస్‌సీ), సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్, పోస్టాఫీసు వీటిలో ఏదో ఒకదాని ద్వారా వారి ఆధార్, భూమి, కౌలుకార్డు, పంటవేసిన ధృవపత్రాన్ని బ్యాంకు వివరాలను సమర్పించి ఆన్‌లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రసీదు పొందవచ్చన్నారు. ఎన్‌సీఐపీ ద్వారా నేరుగా వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. డీఆర్వో మురళి, డీపీవో భాస్కరరెడ్డి, డీఐఎస్‌వో శ్రీనివాసరావు, ఫ్యూచర్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ సింగయ్య, డివిజనల్ కో ఆర్డినేటర్ ఎస్‌బీ పాటిల్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వేధింపులు ఆపకపోతే మేమూ కొనసాగిస్తాం



సబ్‌జైలు వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, చిట్టా విజయభాస్కరరెడ్డి, భవనం రాఘవరెడ్డి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- సబ్‌జైలులో ఉన్న నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలకు పరామర్శ

నరసరావుపేట: రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందని, రాబోయే రోజుల్లో తాము అధికారంలోకి వస్తే వారు చూపించిన మార్గంలోనే తామూ నడుస్తామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక సబ్‌జైలు రిమాండ్‌లో ఉన్న సోషల్ మీడియా కార్యకర్తలు, చిరుమామిళ్ల గ్రామ నాయకుడు సింగారెడ్డి కోటిరెడ్డిని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, న్యాయవాది చిట్టా విజయభాస్కరరెడ్డి, నకరికల్లు పార్టీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డిలతో కలిసి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే పోస్టుపై వివిధ పోలీసుస్టేషన్లో అనేక కేసులు పెట్టించి, అరెస్టులు చేస్తూ చిత్రహింసలు పెట్టి జైళ్లకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేవలం మంత్రి లోకేష్ రాజ్యాంగమే నడుస్తుందని అన్నారు. సత్తెనపల్లికి చెందిన పాలూరి రాజశేఖరరెడ్డి అనే సోషల్ మీడియా కార్యకర్త 16 నెలల కిందట పెట్టిన పోస్టుపై నూజివీడులో ఒక కేసు, నకరికల్లులో మరో కేసు పెట్టి చిత్రహింసలు పెడుతున్నారని అన్నారు. పెద్దిరెడ్డి సుధారాణిపై శ్రీకాకుళంలో ఒక కేసు, నరసరావుపేటలో మరో కేసు, మళ్లీ ఈ రోజు చీరాల తీసుకొని వెళ్లారన్నారు. ఆమెపై నాలుగు పీటీ వారెంట్లు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన తల్లి, భార్యలపైన కూడా పోస్టులు పెట్టారని, మేము ఎప్పుడు ఎవరి మీద కేసులు పెట్టలేదని, వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మహిళలపై అసభ్యంగా పోస్టులు పెట్టిన వారందరిపై పార్టీలకతీతంగా కేసులు పెట్టాలని సూచించారు. చిరుమామిళ్ల గ్రామంలో సింగారెడ్డి కోటిరెడ్డిని అరెస్టు చేశారని, ఆయన ఎంపీడీవోపై దాడి చేశాడని తప్పుడు ఆరోపణలతో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారన్నారు. ఆయన ఎంపీడీవోను దూషించ లేదని అన్నారు. దానికి సంబంధించిన వీడియో కూడా వైరల్ అవుతుందని అన్నారు. అరాచక పాలనపై పార్టీ శ్రేణులు పోరాటం చేయాలని, సోషల్ మీడియా కార్యకర్తలందరికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నకరికల్లు మండలంలో గతంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులను దూషించినా ఆయనపై ఎటువంటి కేసులు పెట్టలేదని చెబుతూ అప్పుడు అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలను సెల్ ద్వారా విలేకర్లకు విన్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, మండల ఉపాధ్యక్షుడు వెంకటప్పరెడ్డి, యన్నం రాధాకృష్ణారెడ్డి, గంటినపాటి గాబ్రియల్, గుండాల వెంకటేష్, భూదాల కళ్యాణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.


కూలి రేట్ల జీఓ విడుదల చేయాలి

లక్ష్మీపురం: రాష్ట్రంలోని సివిల్ సప్లయిస్ కార్మికుల కూలి రేట్ల జీఓని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఈనెల 20 తర్వాత పూర్తిస్థాయి సమ్మెలోకి వెళ్లటానికి సన్నద్ధమవుతున్నారని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా)వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చిన్న ఆంజనేయులు హెచ్చరించారు. గుంటూరులోని జిల్లా సివిల్ సప్లయిస్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" - ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
RFP నెం. 04/2024-25 తేది : 14-11-2024
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిష్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) నందు చూడవచ్చును.
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ RFP నెం. 04/2024-25 14-11-2024
మొత్తం పనుల సంఖ్య : 03
టెండరు బిడ్‌లు కోనబడు తేది : 14-11-2024 ఉ॥ 10.00 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది : 29-11-2024 సా॥ 3.00 గం లకు
టెండరు బిడ్‌లను తెరుచు తేది : 29-11-2024 సా॥ 3.30 గం లకు
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

108ను ప్రభుత్వమే నిర్వహించాలి

- రిలే నిరాహార దీక్షలో ఉద్యోగుల డిమాండ్
- 25 నుంచి ఉద్యోగుల సమ్మె బాట



మాట్లాడుతున్న యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందెపోగు శరత్‌కుమార్

నరసరావుపేటటౌన్: ప్రభుత్వమే 108 సంస్థను నిర్వహించాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందెపోగు శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ 108 ఉద్యోగులు సోమవారం గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 17 సంవత్సరాల నుంచి 108 అంబులెన్స్‌లు ప్రైవేటు సంస్థలు నడుపుతున్నాయన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా సంస్థలు మారుతున్నాయని, ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తెచ్చిన జీవో నెంబర్ 49 పునరుద్ధరించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో ఈఎంటి, పైలట్లకు వెయిటేజ్ మార్కులు కల్పించాలన్నారు. జీతాల ఇంక్రిమెంట్ లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఉద్యోగుల కొరత ఉన్నందువలన తక్షణమే ఈఎంటి, పైలట్లను నియమించాలన్నారు. సమస్యలు తీర్చని పక్షంలో ఈనెల 25 నుంచి అంబులెన్స్ నిలుపుదల చేసి సమ్మెలోకి దిగుతామని చెప్పారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, సిలార్, జిల్లా ప్రెసిడెంట్ పాపారావు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రాష్ట్ర కమిటీ మెంబర్ బాషా, నారాయణ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
■ వినుకొండ మున్సిపాలిటీ దగ్గరలో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన 100 గజాల ప్లాట్స్ (2 సెంట్స్) కేవలం రూ.1,50,000/- (లక్షా యాభై వేలు) మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ మరియు సులభ వాయిదాల పద్ధతి కలదు. 8609997999

FLAT FOR SALE
■ 3 BHK & 4 BHK Luxurious East & West Facing Flats (4272 Sq.Ft) with 2 Car Parking. 2 Flats per Floor at Tadepalli ✆ 92464 95388

TO-LET
■ గోడౌన్ అద్దెకు : చర్చ్ కాంపౌండ్ చీరాల డోర్ నెం. 205 నందు 200 చ॥గ॥ గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించండి ✆ 63038 96799, 99624 80446

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED
■ గోడౌన్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. డే/ నైట్ డ్యూటీ, అర్హత: డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం. లోకల్, అనుభవం గల వారికి ప్రాధాన్యత. సంప్రదించండి: 98481 30281
■ నెల్లూరు జిల్లా ప్రముఖ పవర్ ఇండస్ట్రీ నందు పర్మినెంట్‌గా పని చేయుటకు Ex-ARMY గార్డ్స్ కావలెను. 8గం॥ డ్యూటీ,జీతం : 34,000/- ఉచిత వసతి కలదు. 77999 27624, 77999 27609.
■ గర్ల్స్ హాస్టల్‌లో పనిచేయుటకు ఫిమేల్ హాస్టల్ ఇన్‌ఛార్జీలు కావలెను. విద్యార్హతలు : డిగ్రీ చదివి ఉండవలెను. జీతం: 12000/-రూ॥లు ఇవ్వబడును. వయస్సు : 28 సంవత్సరాలు పైన ఉండవలెను. భోజనం మరియు వసతి కల్పించబడును. పనిచేయు స్థలం : గుంటూరు. మాస్టర్ మైండ్స్ కాలేజీ, సంప్రదించవలసిన ఫోన్ : 91000 24059
■ తెనాలి కృష్ణ బిజెస్ పౌల్ట్రీలో పనిచేయుటకు క్యాషియర్లు,హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు & కలెక్షన్ చేయుటకు స్టాఫ్ కావలెను. జీతం 15k-20k చినరావూరితోట. 9052290512
■ సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నందు కనీసం రెండు సంవత్సరాలు అనుభవం ఉండవలెను. మ్యారేజ్ అయి ఉండవలెను. విద్యార్హతలు : బిటెక్ సివిల్ చేసి ఉండవలెను. జీతం: 15,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. పనిచేయు స్థలం : మాస్టర్ మైండ్స్, గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు : 89784 80429
■ ప్రముఖ కంపెనీకి (M/F) పార్ట్/ఫుల్ టైం మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. అర్హత: 10th/ఇంటర్, జీతం: రూ.10వేలు+ఇన్సెంటివ్స్. ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించండి: 9908242911, 9346855141
■ నూతనంగా ప్రారంభించిన బ్యాంక్ అనుబంధ సంస్థ నందు పనిచేయుటకు VRS, Rtd, వ్యాపారస్థులు, హౌస్‌వైఫ్స్ కావలెను. జీ+ESI+PF+ఇన్సెంటివ్స్ -75000/- ✆ 7013481406
■ ప్రముఖ కంపెనీలో గుంటూరు నందు మార్కెటింగ్ చేయుటకు Male/ Female కావలెను. అర్హత: 8th -డిగ్రీ Salary+ Incentive. Cont: 9398875236, 9491997466
■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818882.
■ డోర్ టు డోర్ ఫీల్డ్ వర్క్. శాలరీ : 15,000/- (Including ESI + PF), Qualification : ఇంటర్ / డిగ్రీ & ITI. సెల్: 9494879018, 9581392229.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాకేజీ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిసి మెడబిడ, సూర్యప్రకాష్ స్క్వేర్, గుడునాటి నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546022
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242
ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ...
డిమాండ్ నోటీసు తేది: 30-10-2023
బకాయి మొత్తం: తేది.30-10-2023 నాటికి రూ.61,60,768/- + ...
ఆస్తి వివరాలు: ఆస్తి-1: గుంటూరు జిల్లా, నరసరావుపేట ... 2020 మరియు రిజిస్ట్రేషన్ తేది.14.09.2020 ప్రకారం ...
రిజర్వు ధర : రూ.60,98,000/- ధరావత్తు : రూ.6,09,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఆస్తి-2: గుంటూరు జిల్లా, నరసరావుపేట ... 6440/2019 మరియు రిజిస్ట్రేషన్ తేది.27.09.2019 ప్రకారం కలదు ...
రిజర్వు ధర : రూ.37,28,000/- ధరావత్తు : రూ.3,72,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 26-12-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది:20-11-2024 నుండి 24-12-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) ... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s PSB Alliance ... https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in ... support.ebkray@psballiance.com ...
2) ...
తేది: 18-11-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా